**తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ**
**(TGSWREIS, HYDERABAD)**

# పత్రిక ప్రకటన

తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ (TGSWREIS) రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న (28) TGSWRDC మహిళా డిగ్రీ కళాశాలలలో

2025–26 విద్యా సంవత్సరానికి గాను బీఏ, బీకాం, బీఎస్సీ మొదటి సంవత్సరం డిగ్రీ కోర్సులలో (ఇంగ్లీష్ మీడియం) ప్రవేశాల కోసం అర్హత కలిగిన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.

డిగ్రీ లో అడ్మిషన్ కోసం మహిళా అభ్యర్థులు తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు లేదా ఇతర గుర్తింపు పొందిన బోర్డుల ద్వారా నిర్వహించిన ఇంటర్మీడియట్ (10+2) పరీక్ష-2025 లో ఉత్తీర్ణత సాధించి ఉండాలి. గ్రామీణ ప్రాంతాల అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.1,50,000కు మించకూడదు. పట్టణ ప్రాంతాల అభ్యర్థుల తల్లిదండ్రుల అభ్యర్థుల ఆదాయం రూ.2,00,000కు మించరాదు.

దరఖాస్తు పత్రాలను రాష్ట్రంలోని 28 మహిళా డిగ్రీ కళాశాలలలో నేరుగా సమర్పించాలి. దరఖాస్తుల స్వీకరణ ఇదివరకే మే నెలలో ప్రారంభించడం జరిగింది . దరఖాస్తులు స్వీకరించేందుకు చివరి తేదీ: **23.06.2025**

**<u>దరఖాస్తుతోపాటు జత చేయాల్సిన పత్రాలు:</u>**

- పదవ తరగతి మార్కుల మెమో (అటెస్టెడ్ కాపీ)
- ఇంటర్ మార్కుల మెమో (అటెస్టెడ్ కాపీ)
- 01.01.2025 తర్వాత పొందిన తాజా ఆదాయ ధ్రువీకరణ పత్రం
- కుల ధ్రువీకరణ పత్రం
- 5 పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు

ఈ డిగ్రీ కళాశాలలు అన్నీ మహిళా కళాశాలలు కాబట్టి అర్హత కలిగిన మహిళా అభ్యర్థులే దరఖాస్తు చేయాల్సిందిగా అభ్యర్థులు గమనించాలి. అసంపూర్ణంగా ఉన్న దరఖాస్తులు లేదా చివరి తేదీ తర్వాత వచ్చిన దరఖాస్తులు ఎట్టిపరిస్థితుల్లో పరిగణనలోకి తీసుకోబడవు. సామాజికంగా , ఆర్థికంగా వెనుకబడ్డ మహిళలకు నాణ్యమైన ఉన్నత విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా కృషిచేస్తూ పెద్దపీటవేస్తోంది. మరిన్ని వివరాల కోసం అడ్మిషన్ కోరుకునే అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ www.tgswreis.ac.in ను సందర్శించాలని లేదా సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ 040-23391598.

కావున పత్రిక సంపాదకులు ఈ ప్రవేశాల ప్రక్రియ పై వారి పత్రికలలో ప్రముఖంగా ప్రచురించవలసిందిగా కోరుచున్నాను.

**Sd/-**
**డా. వి.ఎస్. అలగు వర్షిణి**
**కార్యదర్శి,**
**TGSWREIS, Hyderabad**